ప్రజాశక్తి





సోమవారం 2 అక్టోబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

జ్వరాలతో విలవిల

కృష్ణాజిల్లాలో విజృంభిస్తున్న వ్యాధులు

పెరుగుతున్న టైఫాయిడ్, డయేరియా, డెంగీ కేసులు



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది. వర్షాలకు పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండి దోమల ఉధృతి, కలుషిత నీరు తదితర కారణాలతో విష జ్వరాలు, డయేరియా (అతిసార), టైఫాయిడ్, డెంగీ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దీంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడింది.

మచిలీపట్నం, గుడివాడ, పెడన, విజయవాడ సమీపంలోని పెనమలూరు, ఉప్పులూరు, కంకిపాడు (మిగతా 6లో)

ప్రభుత్వ ఆసుపత్రులు, పిహెచ్‌సిల్లో నమోదైన కేసులు

వ్యాధి	జూన్	జులై	ఆగస్టు	సెప్టెంబర్ (15 వరకు)	మొత్తం
జ్వరాలు	1505	1670	1719	1325	6,210
డయేరియా	143	119	134	41	437
టైఫాయిడ్	94	204	279	233	810



యుటిఎఫ్ లోగోను ఆవిష్కరిస్తున్న సంఘం పూర్వ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

ఉత్సాహంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు

- ప్రారంభ వేడుకల్లో స్ఫూర్తిదాయకంగా నేతల ప్రసంగాలు
- రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా హాజరైన ప్రతినిధులు



సాంస్కృతిక కార్యక్రమాల్లో సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

...వార్తలు మెయిన్, టబ్లాయిడ్‌లో

హక్కుల రక్షణకు మరో చారిత్రాత్మక పోరాటం

నేటి నుంచి సిపిఎం 'ప్రజా రక్షణ భేరి'

ఎన్‌టిఆర్ జిల్లా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

వార్త 8లో



ఎన్‌టిఆర్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

కృష్ణాజిల్లా డిఆర్‌ఒగా రోజా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)



కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారిగా పెద్ది రోజాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న పి వెంకటరమణ బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పెద్ది రోజా కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పెద్ది రోజా మంగళవారం బాధ్యతలు చేపట్టనున్నారు.



దుర్గగుడి ఇఒగా శ్రీనివాస్

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి ఇఒ భ్రమరాంబపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. తాజాగా ఎం.శ్రీనివాసును ఇఒగా నియమిస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో దుర్గగుడిలో అభివృద్ధి కుంటుపడిందని, ఇంజనీరింగ్ పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకుందని దుర్గగుడి ఇఒ భ్రమరాంబపై విమర్శలు వచ్చాయి. యాత్రికులకు లడ్డు ప్రసాదాలు అందించే నాణ్యమైన నెయ్యిని సరఫరా చేయకపోగా నాసిరకమైన నెయ్యిని కోట్ల రూపాయలు పెట్టి కొనుగోలు చేసేందుకు భ్రమరాంబ కమిషనర్ కార్యాలయం పేరు చెప్పుకొని చేసిన చర్యలపై పెద్దఎత్తున అవినీతి దుమారం జరిగింది. సామాన్య యాత్రికులకు పెద్దపీట వేయాల్సింది పోయి, తనకు కావలసిన వ్యక్తులకు మాత్రమే భ్రమరాంబ రాజ మర్యాదలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో మరో పదిహేను రోజుల్లో జరగనున్న దసరా ఉత్సవాల నేపథ్యంలో ఇఒగా ఉన్న భ్రమరాంబను హఠాత్తుగా మార్చి ఎన్‌టిఆర్ జిల్లాలో డిఆర్‌ఓ పని చేసిన ఎం.శ్రీనివాస్‌ను దుర్గగుడి కార్యనిర్వహణాధికారిగా ప్రభుత్వం నియమించడం విశేషం.

అధికారంలోకొస్తే ఇంటింటికీ తాగునీరు

అవనిగడ్డ సభలో పవన్‌కళ్యాణ్



మాట్లాడుతున్న పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి-మోపిదేవి: అవనిగడ్డలో అడ్డగోలుగా ఇసుక దోపిడీ జరుగుతోందని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాన్ ఆరోపించారు. నాల్గో విడత వారాహి యాత్రను కృష్ణాజిల్లా అవనిగడ్డ నుంచి పవన్‌కల్యాన్ ఆదివారం ప్రారంభించారు. అవనిగడ్డ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనపై విరుచుకుపడ్డారు. కృష్ణా జిల్లాలో 86 ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలున్నాయని, తాము అధికారంలోకి వస్తే ఇంటింటికీ తాగునీరు అందిస్తామని అన్నారు. చుట్టూ కృష్ణా నది పాయల మధ్య విస్తరించిన దివిసీమ ప్రాంతంలో దాదాపు 4.50 లక్షల ఇళ్లకు మంచినీటి కుళాయి కలెక్షన్లు లేవని జలజీవన్ మిషన్ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం (మిగతా 6లో)



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్


రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ హనీష్

ప్రజాశక్తి- నందిగామ : రౌడీ షీటర్లు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని నందిగామ సిఐ హనీష్ హెచ్చరించారు. నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రత పరిరక్షణ కొరకు కమిషనర్ కాంతి రానా టాటా ఆదేశాల మేరకు ఏసిపి జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో సిఐ హనీష్ టౌన్ పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హనీష్ రౌడీషీటర్లతో మాట్లాడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా రౌడీ షీటర్లు ఏ విధమైన అవంతరాలు కలిగించరాదని, చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎస్ఐ పండు దొర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం

ప్రజాశక్తి - మైలవరం : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మైలవరంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. స్థానిక కోట వెనుక రామాలయం వద్ద, నూజివీడు రోడ్డు లో ఏర్పాటుచేసిన వినాయకుడిని పూలతో అలంకరించిన ట్రాక్టర్ల పై తీన్మార్ వాయిద్యాలతో మైలవరం పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం జి కొండూరు వెలగలేరు చెరువు వద్ద నిమజ్జనం చేశారు.

హెల్త్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రభుత్వం నుండి అందిన ఈ హెల్త్ కార్డు 5 లక్షల రూపాయలు వరకు ఉపయోగపడుతుందని కొనిజర్ల గ్రామ వైసిపి ముఖ్య నాయకులు బొల్లా కరుణాకర్ రావు తెలిపారు. ఆదివారం స్థానిక సచివాలయం వద్ద ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ వ్యాప్తంగా 72 కార్డులను మొదటి విడతగా అందజేసిన అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకం వలె ఈ కార్డు ఉపకరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సిహెచ్ నాగమణి, లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ అండ : శ్రీకాంత్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విశ్వబ్రాహ్మణ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం విజయవాడ చిట్టినగర్ వద్ద ఉన్న విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం యన్‌టిఆర్ జిల్లా ఆవిర్భావ మహాసభ కార్యక్రమం సంఘ రాష్ట్ర కోశాధికారి కోసూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సంఘీయులకు అందించుటకు ఉద్యోగులు కషి చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి ప్రభాకర్ మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండాలని ఏదైనా సమస్య ఉంటే సంఘం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తాళాబత్తుల శ్రీనివాస్, ఎక్సైజ్ డీసీపీ కే.శ్రీనివాస్, అంతర్జాతీయ మిమిక్రీ ఆర్టిస్ట్ భవిరి రవి, గౌరవ అధ్యక్షులు భవిరి శంకర్‌నాథ్, మెడపి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని జెఆర్‌సి కాలేజ్‌లో జగ్గయ్యపేట నియోజకవర్గం కెమిస్ట్, డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం పట్టణ సచివాలయల కన్వీనర్ తుమ్మేపల్లి నరేందర్, కెడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యుడు కటారి హరిబాబు ప్రారంభించారు. ఎంతో అనుభవం గల డాక్టర్ల బందంచే మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, మెడికల్ క్యాంప్ నందు వివిధ వ్యాధులకు సంబంధించి ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైనవారికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లల్లో వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి మందులను అందించడం జరుగుతుందన్నారు.

ఇంటితో పాటు గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలి


విజయవాడలో శ్రమదానం చేస్తున్న కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి-విజయవాడ : గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటితోపాటు గ్రామం కూడా పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పాన్ని తీసుకొని గ్రామ సఫాయి మిత్రలకు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి బుడితి రాజశేఖర్ అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా నున్న గ్రామంలోని చెరువు దగ్గర ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణలో సఫాయి, క్లాప్ మిత్రలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ ఒక్కరోజు తాము ఈ కార్యక్రమంలో పాల్గొని చేసిన పని వల్ల ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు చేస్తున్న పని ఎంత కష్టతరమైనదో తెలిసిందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలోని 303 పంచాయతీలు, 5 అర్బన్ ప్రాంతాలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామీణ ప్రాంత ప్రజలు దీనిని నిరంతరం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతాననే నినాదంతో "నేను పరిశుభ్రంగా ఉండడంతో పాటు గ్రామం పరిశుభ్రంగా ఉండటం కోసం కొంత సమయం కేటాయిస్తానని అందరికంటే ముందు తాము విధులు నిర్వహించే కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా భారతదేశం ఒక పరిశుభ్ర దేశంగా ఉంచుతుందని నమ్ముతున్నాను" అని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం బుడితి రాజశేఖర్, డిల్లీరావు, కాఫీ విత్ క్లాత్ మిత్రలో భాగంగా పారిశుధ్య కార్మికులతో కలిసి టి సేవించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీపీవో జయచంద్ర గాంధీ, డ్వామా పీడీ జే సునీత, ఆర్ డబ్లూ ఎస్ ఇ ఇ ది.వెంకటరమణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కోఆర్డినేటర్ ఊర్మిళ, విజయవాడ రూరల్ ఇంఛార్జి ఎంపిడిఓ శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛ తను పాటించడాన్ని అలవాటుగా చేసుకుంటే జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను సాధించగలమని తిరు వూరు నగర పంచాయతీ చైర్ ఛైర్పర్సన్ గతం కస్తూరి బాయి తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయు క్తంగా నిర్దేశించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయ అవరణలో ఆమె కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బదితో కలిసి శ్రమదా నం నిర్వహించారు. 7వ వార్డులో మొక్కలు నాటారు. **ఇబ్రహీంపట్నం:** స్వఛ్చత హి సేవా కార్యక్రమంలో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10 సచివాలయాల పరిధిలో ఆదివారం పారిశుధ్య పనులకు శ్రమదానం చేయుట జరిగింది. ముందుగా స్వఛ్చత పరిశుభ్రత గురించి ప్రతిజ్ఞ చేశారు. కొండపల్లి 8వ వార్డు మసీదు బజారు నుండి బ్యాంకు సెంటర్ వరకు శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి గుంజా.శ్రీనివాస్, వైస్ చైర్మెన్ అభ్యర్థి బాడిశ రాజకుమారి, పట్టణ వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు మిక్కిలి శరభయ్య, ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సిపి సెక్రెటరీ గురవయ్య, 8వ వార్డు కౌన్సిలర్ గౌస్ 27వవార్డు స్రవంతి, 7వ వార్డు కౌన్సిలర్లు సుధ, శ్రీను, మున్సిపల్ కమిషనర్, ఏ.ఇ, అకౌంటెంట్, ఇరువురు సీనియర్ అసిస్టెంట్‌లు, 1వ సచివాలయం సిబ్బంది , పొదుపు సంఘాలమహిళలు , పారిశుధ్య కార్మికులు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంఘమం ఘాట్‌లో ఆ ప్రాంత కౌన్సిలర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులు లంక అంకం మోహన్ రావు, 3వ సచివాలయం సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు, ఆర్‌పిలు, సివో,పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు. మిగిలిన 8 సచివాలయాల పరిధిలో కూడా శ్రమదానం చేశారు. **పెనుగంచిప్రోలు :** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు కె.జలజ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు చీపురులు పారలు సహాయంతో పాఠశాల ఆవరణం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ముక్కా సత్యనారాయణ, వేగినేటి వెంకటరమణ సునీల్ కుమార్ రాఘవాచారి నిరంజన్ సుబ్బారావు దానయ్య పాల్గొన్నారు. **గంపలగూడెం :** మండలంలో అన్ని గ్రామాల్లోనూ స్వచ్ఛతహి కార్యక్రమాన్ని ఘనంగా నాయకులు ప్రారంభించారు. గ్రామాల్లో రోడ్ల కూడళ్లలోనూ, రహదారుల మార్జిన్లలోనూ, కాళీ స్థలాల్లోనూ పేరుకు పోయిన మొక్కలను తొలగించారు. పారిశుధ్యం మెరుగు పరిచే కార్యక్రమం చేశారు. **రెడ్డిగూడెం :** స్వచ్ తాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మద్దులపర్వ గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ ఎస్ పి కాలువ మరియు రోడ్ ప్రక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ వెలివేల నాగేంద్రం, వార్డు సభ్యులు రమణారెడ్డి ఉపసర్పంచ్ మౌనిక కార్యదర్శి మీరా సాహెబ్ పాల్గొన్నారు.

ఇస్త్రీపెట్టె అందజేత


ఇస్త్రీ పెట్టె అందుకుంటున్న మహిళ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జీవనోపాధి నిమిత్తం నిరుపేద మహిళ ఒకరికి ఇస్త్రీపెట్టెను జనసేన విజయవాడ అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పుట్టినరోజు సందర్భంగా బ్రహ్మంగారి మఠం జనసేన టీం సభ్యులు తమ్మిన రఘుబాబు అధ్యక్షతన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్, 48వ డివిజన్ జనసేన అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, బ్రహ్మంగారి మఠం జనసేన టీం సభ్యులు కొరగంజి సాంబ, పిళ్లా నాగరాజు, మంతెన దుర్గాప్రసాద్, సూరత్ నాని, పిళ్లా దీపక్, లోకేష్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - వీరులపాడు : మండల కేంద్రం జుజ్జూరు గ్రామంలో పలు వీధుల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామలు ఇరువైపులా రోడ్లపై చెత్త పెద్ద ఎత్తున చేస్తున్న వారిపై గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ అనుమతి ఇచ్చిన చోటే చెత్త చేయాలని రోడ్లపై వేయకూడదని అలాంటి వారిపై కఠి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇదే గ్రామంలో ఆరు లక్షల రూపాయలతో కల్వర్ట్ నిర్మాణాన్ని చేపట్టారు. రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీ నిధులతో గ్రామంలో పెద్ద ఎత్తున అభివద్ధి పనులు చేపడతామని సర్పంచి కోటి తెలిపారు.

అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పోలంపల్లి గ్రామంలో బస్టాండ్ సెంటర్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలను ప్రారంభోత్సవం చేశారు. ముందుగా స్టాండ్ సెంటర్ నుండి వాడలో అంబేద్కర్ పాటలతో బైకులతో డీజేతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 45 లక్షల మాదిగ ప్రజల కోసం మంద కష్ణ మాదిగ రిజర్వేషన్ కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు. రిజర్వేషన్ అమలు చేయాలని 28 సంవత్సరాలుగా పోరాడని వ్యక్తి ఆయనే అని కొనియాడారు. నిమ్నజాతులకు కూడా ఓటు హక్కు కావాలని భారత రాజ్యాంగంలో చోటు కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నేడు నా జాతి ప్రజల్ని డబ్బుతో ఓటు కొని పాలకవర్గాలకు ఎదిగి పెత్తందారులు భూస్వాములు గద్దెనెక్కుతున్నారని అన్నారు సిద్ధాంతాలను ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నిద్ర పోగు సురేష్ ఎన్టీఆర్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూచిపూడి సత్యం ఎన్టీ ఆర్ జిల్లా ఇన్చార్జి మంద వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు కోట డాని యల్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ దావీదు, విగ్రహదాత మాడుగుల సురేష్, నాయకులు పాల్గొన్నారు.

రఘునందన్‌కు అభినందనలు

ప్రజాశక్తి - తిరువూరు : ఇటీవలే గుర్రం జాషువా జాతీయ సాహితీ పురస్కారం పొందిన తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్ ను ఆదివారం విజయ వాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘ నేతలు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి కోసూరి రాజశేఖర్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షుడు తోలేటి శ్రీకాంత్, ప్రముఖ మిమిక్రీ కళాకారు డు భవిరి రవి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కార్యదర్శిలు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై కొనసాగిన దీక్షలు, నిరసనలు

ప్రజాశక్తి - కంచికచర్ల : టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం జల దీక్ష చేశారు. గొట్టుముక్కల అడవి పక్కన ఉన్న అబ్బా రాజు చెరువులో టిడిపి నాయకులు , కార్యకర్తలు చెరువు లో నడుములోతుకుపైగా నీళ్లలో నిలబడి, యువగళం జెండాలు చేత పూని చంద్రబాబు నాయుడు జిందాబాద్, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించారు. దీంతో కొద్దిసేపు అబ్బురాజు చెరువు పసుపు జెండాల తో పసుపు మయంగా మారిపోయింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుళ్ళి మల్లీ రాజకుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, వార్డు సభ్యులు చాగంటి సీతారామయ్య, చాగంటి రామారావు, కంచె రమేష్,యరమాస బుచ్చిబాబు, గోగినేని నాగేశ్వరరావు, వెలగా కష్ణ, నెట్టెం ప్రభాకర్ రావు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు టిడిపి పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ సారథ్యంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో భాగంగా ఆదివారం 18వ రోజు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో టిడిపి 49వ డివిజన్ అధ్యక్షులు నీలం మనోజ్‌బాబు, ప్రధాన కార్యదర్శి కత్తి డేవిడ్, డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో 22 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో ఆదివారం జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో గౌరవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరాహార దీక్షలో కూర్చున్నారు. **మైలవరం :** మరుసుమల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళలు ఆదివారం ఆ గ్రామం నుంచి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఎర్రిపాలెం మండలంలోని జమలా పురం వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు.


కంచికచర్లలో జలదీక్ష చేస్తున్న టిడిపి నాయకులు

భవ్యశ్రీ కుటుంబాన్ని ఆదుకోవాలని నిరసన

ప్రజాశక్తి - గంపలగూడెం : చిత్తూరు జిల్లా పెనుమూరుకు చెందిన భవ్య శ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక వడ్డెర సంఘం కోరింది. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి మండలంలోని వినిగడప గ్రామంలో వడ్డెర సంఘం రోడ్డె క్కింది. ఒక చేత భవ్య శ్రీ చిత్రపటాన్ని పట్టి,మరో చేత కొవ్వొత్తి వెలిగించి పురవీధులలో తిరుగుతూ, నిరసన తెలిపారు. భవ్యశ్రీని కిరాతకంగా చంపిన మానవ మగాలను వెంటనే అదుపులోకి తీసుకొని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

స్వామినాథన్, ఎర్నేని మృతికి సంతాపం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో గుండాబత్తుల ఆంజనేయులు శ్రామిక భవనంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త,ప్రొఫెసర్ ఎమ్మెస్ స్వామినాథన్, రైతు సమాఖ్య నాయకులు ఎర్నేని నాగేంద్రనాథ్ మృతికి సంతాప సభ నిర్వహించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ స్వామినాథన్ భారతదేశం లో వ్యవసాయ రంగం అభివృద్ధికి చేసిన కృషి , రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర విషయంలో ఆయన సూచ నలు చేశారన్నారు. అలాగే ఎర్నేని నాగేంద్ర నాథ్ కూడా రైతుల సమస్యలపై ఆయన పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన్‌రావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ , సిఐటియు నాయకులు మాజేటి శ్రీనివాసరావు, సమ్మెట నాంచారయ్య, బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


స్వామినాథన్, ఎర్నేని మృతికి సంతాపం తెలుపుతున్న నాయకులు



అవనిగడ్డ తరలిన నేతలు

ప్రజాశక్తి-గుడివాడ : అవనిగడ్డలో జరుగనున్న పవన్ కళ్యాణ్ నాలుగో విడత వారాహి యాత్రకు గుడివాడ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో జనసేన, టిడిపి నేతలు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సెంటర్లో ఇరు పార్టీ శ్రేణుల కార్ల ర్యాలీని జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా చంటి, జనసేన పార్టీ నాయకులు కొడమల గంగాధర్, సాయన రాజేష్, మజ్జి శ్రీనివాస్, వేమూరి త్రినాథ్, టిడిపి నాయకులు మిక్కిలినేని రమేష్, బొంబాయి శీను, శివాజీ, జోన్స్ దయానంద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ధర్మకర్తల మండలి ఛైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి, ఏర్పాట్లు పరిశీలించినట్లు తెలిపారు.

రక్తదానంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రక్తదానం విశిష్టతను అవసరాన్ని ప్రజల్లోకి అవగాహన కల్పించాలని డాక్టర్ కె. కపా సాగర్ అన్నారు. అక్టోబరు 1 న జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం లైన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు ఆధ్వర్యంలో ప్రజ్ఞ చెస్ట్ హాస్పటల్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా రక్తదానంపై అవగా హన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు రక్తదానం ఆవశ్యకత గురించి తెలియచేస్తూ వారు రక్తదానం చేసేలా చైతన్యాన్ని నింపాలని ఆయన అన్నారు. లయ న్స్ క్లబ్ ప్రెసిడెంట్ యం.డి. ఇస్మాయిల్ ఈ సందర్భంగా ఉయ్యూరు ప్రాంతంలో స్వచ్ఛందంగా పలుమార్లు రక్తదానం చేసిన, రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తదానాన్ని ప్రోత్సహించిన వీరంకి శివాజీ ,యండి.బాషా ,ఈడే అంజిబాబు ,కూనపరెడ్డి సాయి జి.నాగరాజు లను సత్కరించి సుదీర్ఘ కాలంగా రక్త దానం చేస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు.




నేడు 'గాంధీజీ కన్న కలలు నెరవేరాయా'పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా 77 ఏళ్ల స్వాతంత్య్రంలో గాంధీజీ కన్న కలలు నెరవేరాయా ...అనే అంశంపై సోమవారం స్థానిక ఎంబివికెలో సదస్సు జరుగుతున్నట్లు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం-సర్వోదయ ట్రస్టు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్- గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్- ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్-మానవతా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... స్థానిక ఎంబివికె 4వ అంతస్తులో సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సుకు ముఖ్యవక్తలుగా సినీ నటుడు, మాటల రచయిత వైఎస్ కృష్ణేశ్వరరావు, ప్రముఖ చరిత్ర విశ్లేషకులు మొవ్వ శ్రీనివాసరెడ్డి, సర్వోదయ ట్రస్ట్ ప్రెసిడెంట్ జివి మోహన్‌ప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మోతుకూరి వెంకటేశ్వరరావు, గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్ఆర్ నాగరాజన్, ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ఫౌండర్ ఛైర్మన్ రాంపిళ్ళ జయప్రకాష్, ఎంబివికె కమిటీ సభ్యులు ఎస్పి రామరాజు, మానవతా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వేమూరి బాబూరావు హాజరయ్యి మాట్లాడతారని నిర్వాహకులు తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అమృత హెల్త్ కేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఈనెల 2వ తేదీన తేదీన కంకిపాడు లాకురోడ్డు సాయి బాబా గుడి వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించ నున్నామని హాస్పటల్ వైద్యులు డాక్టర్ బి. కృపాలిన్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుం దన్నారు. వైద్య శిబిరంలో అన్ని రకాలైన సమస్యలకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. చెవి, ముక్కు, గొంతు, తల , మెడ సమస్యలతో పాటు సాధారణ అన్ని సమస్యలకు వైద్య శిబిరంలో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. అలాగే సాధారణ సమస్యలకు కూడా నిష్ణాతులైన వైద్య సిబ్బందిచే సేవలను అందించనున్నారని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత మందులు కూడా అందించనున్నట్లు తెలిపారు. డయాబెటిస్, అన్ని రకాలైన జ్వరాలు, ఇతర సమస్యలకు కూడా వైద్యులు సేవలను అందించనున్నారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులకు గాంధీ జయంతిని పురస్కరించుకుని వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు ఆదివారం జరిగాయి. సబ్ జూనియర్స్, జూనియర్స్ కేటగిరీ వారికి గాంధీజీ చిత్రం గీయటం అనే అంశం మీద చిత్ర లేఖనం పోటీలు జరగగా, సీనియర్స్ కేటగిరీ వారికి గాంధీజీ జీవితంలో ముఖ్య సంఘటనలు, జరిగిన ఉద్యమాలపై వ్యాస రచన పోటీలు జరిగాయి. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు సంస్థ చైర్ పర్సన్ వారి చేతుల మీదుగా జరుగుతుంది. దాదాపు 60 మంది విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు, గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, వై.ధనలక్ష్మి, కే.రాంబాబు, కుమార్, ఫణి బాబు, దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య సిబ్బంది సర్వే

ప్రజాశక్తి-చల్లపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా మండలంలోని యార్లగడ్డ సచివాలయం పరిధి లో వెలువోలు లో శనివారం ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు వాలంటీర్లు ఇంటి ఇంటి కి తిరిగి బిపి. షుగర్ . రక్తంలో హిమోగ్లోబిన్ శాతం మెదలగు పరీక్షలు జరిపారు. మంచానికే పరిమితమైన రోగులకు వైద్య సేవలు చేశారు ఈ సర్వేలో ఆరోగ్య కార్యకర్త సిహెచ్ .సుజిని ఎం ఎల్ హెచ్ పి కె అనూష,ఆశా వర్కర్ బి పుష్పావతి పుష్పవతి వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు గురుకుల విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆడుతాం ఆంధ్ర ఆటల పోటీలలో చల్లపల్లి మండలం నారాయణ రావు నగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ శాంతి విశాలి ఆదివారం తెలిపారు. కబడీ అండర్ 17 జిల్లా స్థాయిలో ఏం మేఘన(జూనియర్ ఇంటర్), ఏం లింసీ(పదవ తరగతి), కోకో జిల్లా స్థాయిలో వి విజయలక్ష్మి (పదో తరగతి), ఆర్. వైష్ణవి(పదో తరగతి), షటిల్ ఏ నికిత (సీనియర్ ఇంటర్) కే సిరి(జూనియర్ ఇంటర్)తొమ్మిదో తరగతి, కబడ్డీ అండర్ 14 జిల్లాస్థాయి పోటీలలో డి హర్ష (9వ తరగతి), షటిల్ జిల్లా స్థాయిలో ఏ నికిత కే సిరి త్రూ జిల్లా స్థాయిలో సోనితి కీర్తన (తొమ్మిదో తరగతి) జి.కల్పన (9వ తరగత) ఎంపికైనట్లు తెలిపారు. సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పిడి.కే దేవి, పిఈటి కే పద్మజాను అభినందించారు.

నర్సుల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - హెల్త్‌యూనివర్శిటీ : నర్సింగ్ రంగంలో అత్యున్నత ప్రతిభ కనపరచిన నర్సులకు నగదు బహుమతులు ఇవ్వనున్నామని ఇందుకు సంబంధించి అర్హత కలవారు ధరఖాస్తుచేసుకోవచ్చని ప్రముఖ వైద్య రంగ సంస్థ ఆస్టర్ డిఎం హెల్త్ కేర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆజాద్ మూపెన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అత్యున్నత సేవలు అందించే నర్సులకు రెండు కోట్ల రూపాయల నగదు బహుమతితో కూడిన ఆస్టర్ గార్డియన్స్ గ్లోబల్ నర్సింగ్ అవార్డును అందిస్తున్నామని తెలిపారు. ఈఅవార్డులకు సంబంధించి నవంబరు 15వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగానికి నర్సులు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఇవ్వాలని తమ సంస్థ నిర్ణయం తీసుకుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనే నర్సింగ్ సిబ్బంది స్వయంగా లేదా ఇతరుల ద్వారా సంబంధిత సమాచారాన్ని తగిన ఆధారలతో వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తుచేసుకోవచ్చని తెలిపారు. అవార్డుల ప్రక్రియను నిర్వహించడానికి కన్సల్టెన్సీ సంస్థ, యంగ్ యల్‌యేపిని నియమించినట్లు తెలిపారు. వారి ద్వారా అవార్డులకు సంబంధించిన ప్రక్రియ జరుగుతుంద న్నారు. రోగికి ఆరోగ్య సేవలను అందించడంలో నర్సింగ్ సిబ్బంది వెన్నుముక వంటి వారని అన్నారు. నర్సులు అందించే ప్రొఫెషనల్, వ్యక్తిగత సంరక్షణ ద్వారా రోగంతో బాధపడుతున్న వ్యక్తి సాధారణ స్థాయికి చేరుకోవడంలో ఎంతో కీలకపాత్ర వహిసుతన్నారని అన్నారు. రోగిని పూర్తిస్థాయి సాధారణ స్థితికి తీసుకుని రావడానికి జరిగే ప్రక్రియకు నర్సింగ్ సిబ్బందే రక్షకులుగా వ్యవహరిస్తారని అన్నారు. ఇంతటి కృషి చేస్తున్న నర్సులకు తమ సంస్థ ఆస్టర్ గార్డియన్స్ గ్లోబల్ నర్సింగ్ అవార్డు అందించాని ఈకార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వివరాలకు ఆస్టర్ డాట్ కామ్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

మంచి ఆహారపు అలవాట్లతో గుండె జబ్బులు దూరం

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : మంచి ఆహారపు అలవాట్లు ద్వారా గుండె జబ్బులకు దూరంగా ఉండ వచ్చని ప్రముఖ కార్డియాలజిస్ట్ వీరమాచినేని స్వరాజ్యం అన్నారు. వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకుని ఆదివారం హనుమాన్ జంక్షన్ అన్విస్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ లో ఉచిత హార్ట్ చెకప్ క్యాంప్ నిర్వహించారు.ఈ సంద ర్భంగా డాక్టర్ స్వరాజ్యం మాట్లాడుతూ వ్యాయామం ద్వారా షుగర్ బీపీ తగ్గించుకునే బాధ్యత మీదేనని అన్నారు.సున్నితమైన హృదయ సమస్యలపై అప్రమ త్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని ఆమె అన్నారు. గుండె జబ్బుల సమస్యలపై ప్రజలకు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం మరింత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ స్వరాజ్యం అన్నారు.ఈ వైద్య శిబిరంలో 80 మందికి వైద్య సహాయం అందించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి సూచనలు సలహాలు అందించారు. డాక్టర్ పోలవరపు కళ్యాణ్ చక్రధర్ తదితరులు పాల్గొన్న ఈ శిబిరంలో ప్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వీరమాచినేని స్వరాజ్యం


వినాయక చవితి సందర్భంగా అన్నదానం ప్రారంభిస్తున్న జనసేన నాయకులు గయాజుద్దీన్

అన్నదానం

ప్రజాశక్తి - భవానీపురం : కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించటం అభినందనీయమని జనసేన నగర అధికార ప్రతినిధి, మైనార్టీ నాయకులు గయాజుద్దీన్ (ఐజా) తెలిపారు. వినాయకచవితి ఉత్సవాల నేపథ్యంలో భవానీపురం బ్యాంక్ సెంటర్లో మెగా ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు గడ్డే నాగార్జున బందం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన జనసేన నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా)కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ప్రత్యేక పూజల అనంతరం గయాజుద్దీన్ చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. 40వ డివిజన్ ప్రజలంతా సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరారు. మెగా ఫ్రెండ్స్ యూత్ చేసే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలా అందజేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గయాజుద్దీన్‌తో పాటు జనసేన మైనార్టీ నాయకులు అబ్దుల్ మున్నా, షేక్ ఇస్మాయిల్, ముస్సు, భాషా,చోటు, జాఫర్ పాల్గొన్నారు.

నందిగామలో తుషార్ గాంధీ పర్యటన వాయిదా

ప్రజాశక్తి - నందిగామ : అమెరికా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు పొందిన నందిగామలోని మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణకు తుషార్ అరుణ్ గాంధీ రావాల్సి ఉండగా గాంధీ విగ్రహం అంశంపై కోర్టు ఉత్తర్వుల కారణంగా కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నట్లు ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'అక్టోబర్ 2' మహాత్ముని జయంతి సందర్భంగా ధ్యానముద్రలోని మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణకు "చారిత్రాత్మక ఘట్టానికి" బ్రేకులు పడ్డాయని తెలిపారు. నందిగామకే తలమానికంగా నిలిచిన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు తెలుగుదేశం పార్టీ నేతలు కోర్టును ఆశ్రయించటం దురదష్టకరమన్నారు. కేవలం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం పైనే మా అభ్యంతరం తప్పితే.. గాంధీ విగ్రహ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు.. ఇంతలోనే మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాలతో కోర్టును ఆశ్రయించడం గాంధీ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం కాదా అని ప్రశ్నించారు.

గరుడసేవ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని కృష్ణా నదీతీరంలో వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గరుడసేవ కార్యక్రమం, ఫౌంజుల సేవా కార్యక్రమాలు ఆలయ అర్చకులు యోగా నందా చార్యులు, వేణు మాధవాచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విద్యుద్ఘాతంతో లైన్‌మన్ మృతి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: విద్యుద్ఘాతానికి గురై వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఫెర్రీలో చోటుచేసుకుంది. గత రాత్రి కురిసిన వర్షానికి ఫెర్రీ గ్రామంలోని రామాలయం వద్ద తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో విద్యుత్ వైరు తెగిపోయాయి. ఆ సమయంలో మరమ్మత్తులు చేయడానికి వచ్చిన అసిస్టెంట్ లైన్‌మెన్ వీరాంజనేయులు (39) మరమ్మత్తు చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు. పక్కనే ఉన్న తోటి సిబ్బంది హుటాహుటిన దగ్గరలోని ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విధుల్లో భాగంగా ప్రమాదవశాత్తు మతి చెందిన అసిస్టెంట్ లైన్ మెన్ కన్నా. వీరాంజనేయులు కుటుంబాన్ని విద్యుత్ శాఖ ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

తాగునీటి సమస్య పట్టని పాలకులు

ఇబ్బందులు పడుతున్న నందిగామ వాసులు

3న సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి- నందిగామ : *నందిగామలో మంచి నీటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. నందిగామ పట్టణంలో 50 వేలకు పైగా జనాభా ఉన్నారు. జనాభా సామర్థ్యం కు తగినట్టుగా రక్షిత మంచినీటి పథకాలు కేటాయించడంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నందిగామలో 16 వేలకు పైగా మంచి నీటి కనెక్షన్లు ఉన్నాయి. పబ్లిక్ కుళాయిలు పూర్తిగా డమ్మీ చేయటంతో బహిరంగ ప్రదేశాల్లో మంచి నీరు పట్టుకోవటం గగనంగా మారింది. కేవలం రహదారి బంగ్లా వద్ద మంచి నీరు ట్యాంక్ వద్ద పబ్లిక్ కుళాయి వుంది.*

ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సగటు మనిషికి మంచి నీరు యాభై లీటర్ల చొప్పున సరఫరా చేయాల్సి ఉండగా, వారానికి ఒక రోజు కూడా మంచి నీరు సరఫరా చేయడంలో మున్సిపల్ పాలకవర్గం శ్రద్ధ చూపటం లేదు. నందిగామ పట్టణంలో 20 వార్డులు వుండగా, ధనిక వర్గాల ప్రజలు నివసించుచున్న వారికి, అపార్ట్మెంట్ వాసులకు ఇబ్బందులు కలగకుండా అక్రమంగా మైటార్ల ద్వారా మంచి నీరు అందిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ మోటార్ల నియంత్రణలో మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. స్లమ్ ఏరియాలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, దళిత, గిరిజనులు నివసించే ప్రాంతాల ప్రజలకు సక్రమంగా మంచి నీరు సమద్ధిగా అందించటంలో మున్సిపల్ పాలకవర్గం శ్రద్ధ చూపటం లేదని విమర్శలు వస్తున్నాయి. సుమారు పది కోట్లు ఆదాయం వున్న నందిగామ మున్సిపాలిటీకి స్వంత ట్రాక్టరు లేకుండా అద్దె ట్యాంకర్ల నిర్వహణ ఎవరి ప్రయ్మొజనాలు ఆశించో అర్థం కావటం లేదు.

నామమాత్రపు క్లోరినేషన్ : నందిగామలో రక్షిత మంచినీటి సరఫరా నామమాత్రంగా పని చేస్తుంది. మంచి నీటి పన్ను ఏడాది కి 1200 రూపాయల చొప్పున లక్షల రూపాయల వసూలు చేస్తున్నారు.

జనాభా సామర్థ్యం పెరిగినా రక్షిత మంచినీటి పథకాలు లేవు

నందిగామలో జనాభా సామర్థ్యం పెరిగిన రక్షిత మంచినీటి పథకాలు కేటాయించడం లేదు. ప్రతి 3 వేల జనాభా కు ఒక రక్షిత మంచినీటి పథకం అవసరం. కాని నందిగామలో యాభై వేల జనాభా దాటినా కనీసం ఏడు రక్షిత మంచినీటి సరఫరా పథకం లేదు. నందిగామ బంగ్లా వద్ద వున్న రక్షిత మంచినీటి సరఫరా పథకం లో ఒకటి పూర్తిగా నిర్వీర్యం అయి రేపో మాపో కూలటానికి సిద్ధంగా వున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

మొక్కుబడిగా మంచి నీటి సరఫరా నిర్వహణ : నందిగామ పట్టణంలో మంచి నీటి సరఫరా నిర్వహణ క్లోరినేషన్ మొక్కుబడిగా జరుగుతుంది. రక్షిత మంచినీటి పథకాలు ఎప్పుడు క్లోరినేషన్ చేసిందో తెలియపర్చటం లేదు.

శంకుస్థాపనలకే పరిమితమైన శాశ్వత మంచి నీటి పథకం

నందిగామ పట్టణంలో ప్రజలకు నిరంతరము మంచి నీరు సమద్ధిగా అందించటానికి శాశ్వత మంచి నీటి పథకం శంకుస్థాపన లకే పరిమితం అయింది. మంత్రి బొత్స సత్యనారాయణతో నందిగామ గాంధీ సెంటర్‌లో చేసిన శంకుస్థాపన శిలా ఫలకం ప్రజలను వెక్కిరిస్తోంది. డిజిటల్ బోర్డులు వెలిసి పోయాయి. ప్రజలకు మంచి నీరు సక్రమంగా ఇవ్వకుండా గాంధీ సెంటర్‌లో పాత విగ్రహాలకు తుది మెరుగులు దిద్ది నందిగామను నవ నందిగామ చేశామని గొప్పలు చెప్పుకోవటం ప్రజలు నవ్వు కుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అదికార యంత్రాంగానికి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్న సక్రమంగా మంచినీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



నీళ్లు రాక అవస్థలు పడుతున్న స్థానికులు

మంచి నీటి సమస్యలపై 3న సిపిఎం ధర్నా

నందిగామ పట్టణంలో మంచినీటి సమస్యలపై మున్సిపల్ కార్యాలయం వద్ద 3న ధర్నా చేయనున్నట్లు సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్ తెలిపారు. ప్రజలు ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం వద్ద కు 3న ఉదయం పది గంటలకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

యువత ఓటర్లుగా నమోదు కావాలి

ప్రజాశక్తి-విజయవాడ : వద్ధ ఓటర్లను యువ ఓటర్లు స్ఫూర్తిగా తీసుకుని ఓటరుగా నమోదు కావాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు.అంతర్జాతీయ వద్ధుల దినోత్సవ సందర్భంగా భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని కలెక్టరేట్లో 80 సంవత్సరాలు పైబడి ఓటర్లైనబట్టు చిట్టమ్మ ,వి వెంకటేశ్వరరావుజొన్నలగడ్డ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఎస్ సాంబయ్య, కే శేషారత్నం, ఎల్ నాగరత్నం లను జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లుగా నమోదు కావాలన్నారు. జిల్లాలో సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నవంబర్ నెలలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రచురించడం జరుగు తుందన్నారు. జాబితాను పరిశీలించుకుని తమ ఓటు ఏ పోలింగ్ కేంద్ర పరిధిలో ఉన్నదో పరిశీలించుకోవచ్చని అలాగే 18 సంవత్సరాలు నిండిన యువత నూతన ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ ఢిల్లీ రావు విజ్ఞప్తి చేశారు.సన్మాన కార్యక్రమంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ స్వప్న ల్ దినకర్ పుట్కర్, ఇన్చార్జి డిఆర్ఓ జి వెంకటేశ్వర్లు, ఎలక్షన్ డీటీలు రాజేశ్వరి, సురేష్ దరియా వెంకటరెడ్డి ఉన్నారు.


వృద్ధులను సన్మానించిన కలెక్టర్, తదితరులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధరపురం కుమ్మరిపాలెంలో గల దళవాయి సుబ్బరామయ్య మున్సిపల్ పాఠశాల 1988-89 సంవత్సర విద్యార్థుల మూడవ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం భవానీపురంలో జరిగింది. బ్యాంక్ సెంటర్‌లోని శక్తి గ్రాండ్‌లో జరిగిన ఈ సమావేశానికి అప్పటి ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 34 సంవత్సరాల క్రితం 10వ తరగతి చదువుకున్న డిఎస్ఎమ్ పాఠశాల విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంగా ఈ సమావేశంలో పాల్గొని తమ పూర్వ అనుభవాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ఎవరికి వారు పరిచయం చేసుకుని వారు ఏయే రంగాల్లో స్థిరపడ్డారో తెలుసుకున్నారు. ప్రస్తుత తరుణంలో సోషల్ మీడియా అంటే ఒక ధురబిప్రాయం ఉందని, అయితే సోషల్ మీడియా ద్వారా మూడు దశాబ్దాల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న వారిని ఒక చోటుకి రప్పించిందని, అందుకే సోషల్ మీడియాను మంచి కార్యక్రమాలకు ఉపయోగించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. రాబోయే కాలంలో సమాజానికి ఉపయోగపడే పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరూ తమ సమ్మతి వెలిబుచ్చారు.

ఉత్సాహంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు

ప్రారంభ వేడుకల్లో స్ఫూర్తిదాయకంగా నేతల ప్రసంగాలు

రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా హాజరైన ప్రతినిధులు


మాట్లాడుతున్న జోజయ్య


నక్కా వెంకటేశ్వర్లు


కమలకుమారి


గోల్డ్ కాయిన్‌ను విడుదల చేస్తున్న లక్ష్మణరావు, సాబ్జి


మాట్లాడుతున్న తెలకపల్లి రవి


కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు


ప్రారంభ వేడుకల్లో గీతాలు ఆలపిస్తున్న కళాకారులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలు కంకిపాడులోని అయానా కన్వెన్షన్ హాలులో ఆదివారం ఉత్సాహంగా జరిగాయి. యుటిఎఫ్ ఆవిర్భవించి 50వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఏడాది పాటు స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నేతలు తెలిపారు. ప్రొఫెసర్ నాగేశ్వర్, ప్రముఖ సాహితీవేత్త తెలకపల్లి రవి, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, షేక్ సాబ్జీ ఈ సభలో ముఖ్యవక్తలుగా పాల్గొని ప్రసంగించారు. నేతల ప్రసంగాలు స్ఫూర్తిదాయకంగా సాగాయి. యుటిఎఫ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. యుటిఎఫ్ మద్దతు వల్లే తాము ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యామని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ తెలిపారు. వేడుకల ప్రారంభ సూచికగా కన్వెన్షన్ హాల్ వద్ద సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య జెండాను ఆవిష్కరించారు. అమరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. స్వర్ణోత్సవ ప్రారంభ సూచికగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు నగరా మోగించారు. ఈ సందర్భంగా 50 సంవత్సరాల యుటిఎఫ్ లోగోను సంఘం పూర్వ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు ఆవిష్కరించారు. స్వర్ణోత్సవ జ్ఞాపికగా గోల్డ్ కాయిన్‌ను పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్ లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్వ రాష్ట్ర నాయకులు పలువురిని సభలో ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపికలను, గోల్డ్‌కాయిన్స్‌ను బహూ కరించారు. సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ, 26 జిల్లాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, మండల కమిటీల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గన్నవరం పాలిటెక్నిక్ కళాశాలలో తక్షణ ప్రవేశాలకు అవకాశం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పాలిటెక్నిక్ కళాశాలలో మిగులు సీట్లు భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.వి. కష్ణమోహన్ ఆదివారం తెలిపారు. గన్నవరం కాలేజీలోని కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మిగులు సీట్లు భర్తీ నిమిత్తం తక్షణ ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. దీని నిమిత్తం అక్టోబర్ 3 వ తారీఖున స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని, పాలిటెక్నిక్ ప్రవేశ-2023 రాసి సీటు రాని వారు, ఎంట్రన్స్ పరీక్ష రాయని వారు, పదవ తరగతి పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దీనికి ఎటువంటి రాయితీగాని ఉపకార వేతన సౌకర్యము లభించదని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు, విద్యార్థినిలు, పదవ తరగతి పాసైన మార్కు లిస్టు, పాలిసెట్ కి హాజరైతే దాని హాల్ టికెట్, నాలుగు నుంచి పదవ వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, టి. సి,కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ఒరిజినల్స్, ఐదు సెట్లు జిరాక్స్ కాపీలు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మరియు ఫీజు 6 వేలు రూపాయలు తీసుకొని, అక్టోబర్ మూడో తారీకు ఉదయం, స్థానిక గన్నవరం ప్రభుత్వ కళాశాలలో 9.30లకు హాజరుకావాలని ప్రిన్సిపల్ ప్రకటనలో తెలిపారు.

నేటి నిరసనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామ వాలంటీర్లను, సచివాలయాలను రాజ్యాంగం ప్రకారం సర్పంచుల ఆధీనంలోనే పని చేయించాలని, ఉపాధి హామీ నిధులను చట్ట ప్రకారం గ్రామ పంచాయతీలకే ఇవ్వాలని, గతంలో మాదిరే గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వమే ఉచిత విద్యుత్ ఇవ్వాలని.16 డిమాండ్లతో కూడిన అంశాలను ప్రభుత్వం నెరవేర్చాలని ఉమ్మడి కష్ణాజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోలి వసంత కుమార్ డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. గాంధీ జయంతి పురస్కరించుకొని సోమవారం మచిలీపట్నం లోని నిర్మల హై స్కూల్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ వై వి రాజేంద్రప్రసాద్ హాజరవుతారని జిల్లాలోని సర్పంచులందరూ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

పింఛన్లు పంపిణీ



ప్రజాశక్తి గూడూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తూ ప్రతి ఇంటిలోనూ సంతోషం నింపుతున్నారని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పెడన పట్టణంలోని 8వ వార్డులో లబ్ధిదారులకు అక్టోబరు నెలకు సంబంధించిన పింఛన్లు పంపిణీ చేశారు. తాను ఇంటింటికి తిరిగి స్వయంగా లబ్ధిదారుల చేతికి పింఛన్ నగదు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ల సొమ్ము అందుకోవడానికి లబ్ధిదారులు ఎలాంటి అవస్థలు పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి వాలంటీర్ల ద్వారా గడప వద్దకే చేరుస్తూ వారి కళ్ళల్లో సంతోషాన్ని నింపుతున్నారని అన్నారు. పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా, 8వ వార్డు కౌన్సిలర్ కటకం ప్రసాద్ పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి సాయం



సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం కేంద్రంగా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మైత్రీ ఫౌండేషన్ కీర్తి ఖండాలు దాటి విస్తరిస్తోంది. స్థానిక చెమ్మనగిరి పేట ప్రాంతానికి చెందిన కొడాలి భార్గవి అనే విద్యార్థిని నరసరావుపేట కాలేజీ లో ఫార్మసీ కోర్స్ 5వ సంవత్సరం చదువుతోంది. మొదటి 4 సంవత్సరాలు ప్రభుత్వ సాయంతో మంచి మార్కులతో పూర్తి చేసింది. కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 5వ సంవత్సరం నుండి ఆ అవకాశం లేదు. పేద కుటుంబం కావడంతో ఫీజు కట్టుకునే స్తోమత లేక సాయం కోసం మైత్రి ఫౌండేషన్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన మైత్రీ సభ్యుల బందం సామాజిక మాధ్యమాల ద్వారా విరాళాల సేకరించారుబందరు లో పుట్టి పెరిగి విదేశాల్లో స్థిరపడ్డ ఒక వ్యక్తి రూ. 25,000 విరాళం అందించారు. అలాగే హైద్రాబాద్ ల్ నివాసం ఉంటున్న మాధురి దేవి రూ.30,000 విరాళం, ఫౌండేషన్ సభ్యులు రూ. 15,000 విరాళం మొత్తంగా ఆ విద్యార్థికి అవసరమైన రూ.70,000 నుఅందించారు. ఆదివారం బెల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో విద్యార్థికి గౌరవ సభ్యులు కనకరాజు, నారగాని వాణి చేతుల మీదుగా చెక్ రూపంలో సాయం అందించారు. మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు ఏ ఆర్ కె వర ప్రసాద్, కార్యదర్శి రాధా కష్ణ పాల్గొన్నారు.

రక్తదానం ఆవశ్యకతను గుర్తించాలి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో వాకర్స్ అసోసియేషన్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం ఆవశ్యకతను ప్రజలు గుర్తించాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలకష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రసాద్, సభ్యుల తో ఫీజికల్ డైరెక్టర్ ధనియాల నాగరాజు, ఇతర పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అర్హుల జాబితా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ వారు విడుదల చేసిన ఐ ఈ ఆర్ పి నోటిఫికేషన్ అనుసరించి ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఎంఆర్ మరియు హెచ్ఐవి, కేటగిరి పోస్టులకు సంబంధించి ఆన్లైన్లో అప్లై చేసిన ఎంఆర్ కేటగిరీలో 96 మంది హెచ్ ఐవి కేటగిరిలో 77 మంది వివరాలను సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయంవారు ఆన్లైన్లో పొందు పరిచారని సమగ్ర శిక్ష, ఏపిసి ఫణి దుర్జేటి ఓ ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి మెరిట్ జాబితా నిర్ధారించవలసి ఉందని కావున ఎం ఆర్ కేటగిరీలో ఉన్న 96 మంది ఈ నెల 3 వ తేదీ మంగళవారం, హెచ్ఐవి క్యాటగిరి లో ఉన్న 77 మంది 4వ తేదీ బుధవారం నాడు సర్టిఫికెట్ పరిశీలనకు హాజరు కావలన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ మచిలీపట్నంలోని డీఈఓ ఆఫీస్ సమావేశ హాలులో ఉదయం 10 గంటల నుండి జరుగుతాయన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు అటే స్టేషన్ చేయించి తీసుకు రావలసిందిగా తెలియజేశారు.

గ్రామాభివృద్ధికి కృషి : సర్పంచ్



ప్రజాశక్తి పెదపారుపూడి : మండలంలోని జమిదింటకుర్రు గ్రామ పంచాయతీ సర్పంచిగా కొనుకొల్లు శివరాం ప్రసాద్ బాధ్య తలు స్వీకరించి ఆగస్టు నాటికి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అభివద్ధిపై మాట్లాడారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ తమ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ వహించి నాడు- నేడు నిధులు 13 లక్షలతో ఎంపీపీ పాఠశాల భవనమును, అంగన్వాడీ భవనం, రూ 16 లక్షలతో పంచాయితీ భవనం నిర్మాణం 15 లక్షలతో జల జీవన మిషన్ నిధులు 16 లక్షలతో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే గుడివాడ నుండి విజయవాడ ఆర్ అండ్ బి రహదారి నుంచి గ్రామంలోకి సుమారు ఒక కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం కోసం మరియు దళిత స్మశానం కొరకు మరో 20 సెంట్లు కావలసి ఉన్నందున పై విషయములు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి త్వరలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

కొనసాగిన రిలే టిడిపి దీక్షలు



గుడివాడలో నిరసనలో పాల్గొన్న రావి,తదితరులు



మచిలీపట్నంరూరల్‌లో జలదీక్ష చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుడివాడ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా.. గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 19వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కూర్చున వారిలో నాయకులు మజ్జాడ నాగరాజు, పోట్లూరి కృష్ణారావు, పోలాసీ ఉమా, కంచర్ల సుధాకర్, అల్లాడ శ్రీనివాసరావు, నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, కొడాలి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు వ్యతిరేకం గా గన్నవరం లో 19 వ రోజు రిలే నిరాహార దీక్షలో గన్నవరం టీడీపీ ఇంచార్జి యార్లగడ్డ వెంకటరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేష్ బాబు ఫోటో ని జగన్ మోహన్‌రెడ్డి ఫోటోని ఒకే బ్యానర్ పై వేసి కవ్వింపు చర్యలు కు పాల్పడిన వారిపై ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు. హైదరాబాదులో సెంటు స్థలం లేని వ్యక్తి చంద్రబాబు అని, ఇలాంటి పనికిమాలిన వాటిల్లో ఇరికించి రాక్షసి ఆనందం పొందటం వికృతి చర్యగా భావిస్తున్నామన్నారు. దేశంలో ప్రధాని అయ్యే అవకాశం వచ్చిన వదులుకొని తెలుగు ప్రజలకు సేవ చేద్దామని ఇక్కడ రాజకీయాల్లోనే ఉండిపోయిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో బందరు మండలం లోని కానూరు చింత కాల్వ లో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకు లు ఆదివారం జల దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పివి ఫణి కుమార్, గంజాల రవికుమార్, చిటికినేటి అయ్యప్ప, పీతా రాము, గోపు వెంకటరమణ, మోపిదేవి కష్ణ పాల్గొన్నారు.



గన్నవరంలో మాట్లాడుతున్న యార్లగడ్డ వెంకట్రావు

శత్రువు బలానికి కారణం నువ్వే

ఇప్పటివరకూ.
నీ పక్కనున్నోడు..
నీతో ఏమాత్రం సరిపోనోడు..
నువ్వు తలవంచి చూసినోడు..
ఇప్పుడు..నిన్ను మించి ఎదుగుతున్నాడంటే..
నువ్వే తల ఎత్తి చూడాల్సి వస్తోందంటే..
కుళ్ళుకుని చావకు..!
కళ్ళు కుట్టుకుంటూ బతక్కు..!
శత్రువుగా వాణ్ణి శంకిస్తూ చూడకు !

నిన్ను వాడితో బేరీజు వేసుకో ఓ క్షణం
నిజాయతీ అద్దంలో నిన్ను నువ్వు చూసుకో !
అద్దంలో కనిపించే నీ ప్రతిబింబమే
విశ్వరూప దారియై గీతతో రాతను మారుస్తుంది !
కళ్ళు తెరిపిస్తుంది...!

క్షణం క్షణం నీలో పెరిగే భయం.. వాడికి అభయం!
ఆ క్షణమే వాడికి ధైర్యం..ఆయుధం !
తెగించి ముందడుగు వేయాలంటే
నీలో తడబాటు..అది వాడికి అలవాటు !

అనుమానంతో అనుక్షణం
నీ హదయ కవాటాలు మూసుకుపోతూ
నీలో చీకట్లు నింపుతూ ఉంటే ...
ఆత్మవిశ్వాసంతో వాడి హదయ వైశాల్యం
కొత్త గాలితో...అంతకంతవుతూ
వెలుగులీనుతొంది చూడు..!

ఏ ఒక్కరితోనైనా చేయి కలపాలంటే నీకు సందేహం
ఏ ఒక్కరికి సాయపడాలన్నా నీకు పరితాపం..!

కవికాలమ్

అతి వినయంతో నేల చూపులు చూస్తూ నువ్వు
ఆశావాదంతో సానుకూల దక్పథంతో
వడివడిగా అడుగులేస్తూ..
ఆకాశం వైపు తీక్షణ చూపులతో వాడు..!

మీన మేషాలు లెక్కిస్తూ..
రోజుల తడబడి ఉన్నచోటనే నువ్వు..
అక్కడిక్కడంటూ లేక ఎక్కడైనా వాడే కనిపిస్తూ
కావలసిన దానికై శ్రమిస్తూ వాడు..!

ఆచి తూచి నువ్వు ఒక్కఅడుగు వేసేలోపు
వాడు ఎంత దూరం వెళ్ళాడో చూడు..
లేవడం తినడం సంపాదించికోవడం
నిద్రించడం కాదు జీవించడమంటే...
ఇవన్నీ అందరితో కలసి చేయడమే బతకటమంటే!
అందరితో కలిసి నడవడమే బలపడడమంటే ..!

పక్కోడిని తొక్కేసి నుంచోవడం కాదు ఎదగడమంటే
పక్కవాడిని పరిశీలిస్తూ
నీకు నువ్వు పరిశుద్ధుడవుతూ
ముందుకు సాగడమే
విజయ బావుటా ఎగరేయడమంటే !

ఇన్నీ చేశాక..కొంత కాలం గడిచాక
ఇప్పుడు మరోసారి వాణ్ణి చూడు..
వాడికి సమంగా నువ్వుంటావు..
వాడికి మించి కూడా కనిపిస్తావు..!

'వసుధ' 9490832787

విస్తరణ దిశగా బౌల్ట్ షోరూమ్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వినియోగదారులకు కావాల్సిన వస్తువులను అందించడంతో పాటు, ఎప్పటికపుడు వినూత్న ఉత్పత్తులను అందించే బైల్ట్ షోరూమ్ విస్తరణకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సంస్థ వ్యవస్థాపకులు వరుణ్ గుప్తా తెలిపారు. నగరంలో బౌల్ట్ షోరూమ్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను, ప్రణాళికలను ఆయన తెలియచేశారు. బౌల్ట్ స్టోర్లలో వినియోగదారులకు కావాల్సిన అన్ని రకాలైన వస్తువులను అందిస్తున్నామని సుమారు 2500 రకాల ఉత్పత్తులు ఉన్నాయని తెలిపారు. ఇపుడు సరికొత్తగా ఆడియో, వేరబుల్ ఉత్పత్తులను కూడా విక్రయిస్తున్నామని వీటికి అందుబాటు ధరల్లో అందిస్తున్నట్లు తెలిపారు.

ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ ఉత్పత్తులు విడుదల

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సరికొత్తగా రెండు కొత్త ప్రీమియం సిమెంట్ బ్రాండ్‌లను విడుదల చేసినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.గౌతమ్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జున సిమెంట్ విసిస్తా ప్రీమియం పోర్ట్‌ల్యాండ్ పోజోలానా సిమెంట్‌ను పరిచయం చేసినట్లు తెలిపారు. సిమెంట్ నాణ్యత, నమ్మకం, కలిగి ఉండటంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఆధునిక నిర్మాణ రంలో సిమెంట్ ఎలా ఉంటుందో నూతన ఉత్పత్తుల ద్వారా తెలియజేశామని, ఎప్పటికపుడు నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రూప భూపతిరాజు పాల్గొన్నారు.

లేజర్ ప్రింటర్ల స్మార్ట్ రేంజ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రికో ఉత్పత్తుల విశిష్ట భాగస్వామి అయిన మినోషా సంస్థ ఆధ్వర్యంలో లేజర్ ప్రింటర్ల స్మార్ట్ రేంజ్ ఉత్పత్తులను నగరంలోని ఓ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంస్థ నిర్వాహకులు ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ లేజర్ ప్రింటర్ల ఉత్పత్తి శ్రేణి మోనో, కలర్ విభాగాలను కలిగి ఉంటుందని తెలిపారు. వీటిలో ప్రతి ఒక్కటి కూడా ఆఫీస్ ప్రింటింగ్‌లో విప్లవాత్మకమైన మార్పులు చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆఫీస్ ప్రింటింగ్ సొల్యూషన్స్‌కు కొత్త శకానికి నాంది పలకాలనే ఉద్దేశంతో సరికొత్తగా కలర్ ప్రింటర్ల రేంజ్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. అన్ని ప్రింటర్లు వైఫైతో పనిచేసేవిగా ఉంటాయని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని ఉత్పత్తులను తీసుకురానున్నట్లు తెలిపారు.

అటవీ సంరక్షణ చట్టం అమలుకు ప్రాధాన్యత

• లక్ష్యానికి మించి మొక్కల అభివృద్ధికి చర్యలు • డిఎఫ్ఒ అప్పన్న





ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లాలో అటవీసంరక్షణ చట్టం అమలుకు పలు రకాల చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ (డిఎఫ్ఒ) ఎవిఎస్‌ఆర్‌కె అప్పన్న తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ సంరక్షణ చట్టంలో తీసుకొస్తున్న మార్పులకనుగుణంగా జిల్లాలో అడవుల రక్షణ, వాటి అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళిక ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశాల మేరకు విస్తృతంగా మొక్కలు పెంపకం, జంతువులను కాపాడటం, ఆక్రమణలకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం, నిరంతరం పర్యవేక్షణ పెంచడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్లాంటేషన్ (మొక్కల పెంపకం) పెంపుదలకు అధిక ప్రధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అటవీ సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై డిఎఫ్ఒ ప్రజాశక్తికి పలు విషయాలను వివరించారు.

ప్రశ్న: అటవీ ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా తీసుకుంటున్న చర్యలు?

అటవీ ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. విలువైన కలప అక్రమ రవాణా నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే జంతువులు, వివిధ రకాల పక్షులను కాపాడటానికి రేంజ్ ఆఫీసర్లు, దిగువ స్థాయి అధికారులు, ఉద్యోగులు నిరంతరం నిఘా పెంచడం జరుగుతుందన్నారు.

ప్రశ్న: అటవీ సంరక్షణ చట్టం అమలు తీరు ఎలా ఉంది?

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన అటవీ సంరక్షణ చట్టం పటిష్టంగా అమలు చేస్తున్నాం. దాని ఆధారంగా పలు రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతంలో భూములు, ఇతర కలప ఎటువంటి అక్రమాలు, అన్యాక్రాంతం కాకుండా అటవీ చుట్టూ గస్తీని పెంచి గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: జిల్లాలో విస్తరించిన ఫారెస్ట్ భూమి ఎంత?

జిల్లా వ్యాప్తంగా 85 వేల హెక్టార్స్‌లో ఫారెస్ట్ భూములు విస్తరించి ఉంది. జిల్లా పరిధిలోని తిరువూరు, ఇబ్రహీంపట్నం, వారధి తదితర ప్రాంతాల్లోని చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచి విలువైన అటవీ కలప అక్రమ రవాణా జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: అటవీ భూములపై ఆధారపడి ఎన్ని గిరిజన కుటుంబాలు జీవిస్తున్నారు?

నూజివీడు, మైలవరం తదితర ఏరియాల్లో పలు గిరిజనులు సుమారు 325 హెక్టార్స్ పరిధిలోని అటవీ భూములను రైట్స్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్ (ఆర్ఒఎఫ్ఆర్) ప్రకారం గత మూడు-నాలుగు దశాబ్దాల నుంచి వ్యవసాయం చేసుకుంటూ ఫలసాయాన్ని పొందుతున్నారు.

ప్రశ్న: మొక్కల పెంపకం ఎలా జరుగుతుంది?

ప్రతి ఏటా మొక్కలు పెంచుతున్నట్లుగానే గత ఏడాది లక్ష్యానికి మించి ఈ ఏడాది కూడా 60 హెక్టార్లకు పైగా 12 లక్షల మొక్కలు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించాం. దానికనుగుణంగా ప్రస్తుతం వర్క్ జరుగుతుందన్నారు.

ప్రశ్న: వన సంరక్షణా సమితుల పని విధానం ఎలా జరుగుతుంది?

అటవీప్రాంతంలో ఉంటూ, అదే జీవనాధారంగా చేసుకొని చట్ట ప్రకారం లభించిన హక్కు ప్రకారం కలప, ఇతర ఉత్పత్తులను విక్రయించుకోవడం ద్వారా గిరిజనులకు కొంత రాబడి వస్తుంటుంది. అటవీ పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఎంత మంది ఉంటే అందరూ విఎస్ఎస్‌లో చేరి, అటవీ సంరక్షణ, మొక్కలు పెంపకం, వాటర్ నిల్వ చేసే చర్యలు వంటి పనులు చేయాలి. అయితేవనసంరక్షణా సమితులు (విఎస్ఎస్) చెట్లు పెంచి, వాటిని విక్రయించడం ద్వారా కాంపౌండ్ ఫీజురూపంలో వసూలు చేయాలి. ఈ ఏడాది కాంపౌండ్ ఫీజు రూ. మూడు కోట్లు వరకు వసూలు చేయాలని టార్గెట్ విధించడం జరిగింది. అదే గత ఏడాది నిర్ణయించిన రూ. 80 లక్షలు మాత్రమే ఫీజు వసూలు జరిగింది. ఎక్కువుగా మారుజాతి, టేకు, వేప, మామిడి, నిద్రగన్నేరు, రోజ్‌హుడ్ తదితర రకాలకు చెందిన వృక్ష జాతి అటవీప్రాంతంలో ఉన్నాయని అన్నారు.

ప్రశ్న: రన్నింగ్‌లో ఉన్న విఎస్ఎస్‌లు ఎన్ని?

గతంలో ఈ జిల్లా పరిధిలో 66 వనసంరక్షణా సమితులు (విఎస్ఎస్) బాగా రన్నింగ్‌లో ఉండేవని, కానీ ప్రస్తుతం కేవలం ఎనిమిది మాత్రమే బాగా పనిలో ఉన్నాయని అన్నారు. కొత్తూరుతాడేపల్లి, మైలవరం, విసన్నపేట, ఏ కొండూరు, జి కొండూరు, కొండపల్లి తదితర ప్రాంతాల్లో విఎస్ఎస్‌లు ఉండేవని, ప్రస్తుతం కొన్ని మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయన్నారు. అటవీ ప్రాంతంలో ప్రతి ఏటా మొక్కలు పెంపకం, వాటర్ నిల్వ ఉండేటట్లు ట్యాంక్‌ల ఏర్పాటు తదితర పనులను విఎస్ఎస్ చేత చేయించడం జరుగుతుందన్నారు.

ప్రశ్న: పక్షులు, జంతువుల సంరక్షణకు తీసుకునే చర్యలు?

చాలా రకాల పక్షులు, అటవీ జంతువులు అపహరణకు గురికాకుండా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నాం. రకరకాల పక్షులు, జంతువులున్నాయి. ఎంతో విలువైన ఈ సంపదను సంరక్షించాల్సి ఉంటుంది. వాటిని కూడా సంరక్షిస్తూనే, వాటి అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటున్నాం.

మొదటిపేజీ తరువాయి

అధికారంలోకొస్తే ఇంటింటికీ తాగునీరు



చేసిన అభివృద్ధి ఇంకేముందని ప్రశ్నించారు. అన్నిటికీ అడ్డగోలుగా నోరు పారేసుకునే ఎమ్మెల్యే దొరికాడని విమర్శించారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న వైసిపి మహమ్మారికి జనసేన-టిడిపి వ్యాక్సినే మందు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయమని, రాబోయేది తమ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వాన్ని దించడమే తమ లక్ష్యమన్నారు. ఆశయాలు, విలువల కోసం తాను పార్టీ నడుపుతున్నట్లు చెప్పారు. మెగా డీఎస్సీ కోరుకుంటున్న అందరికీ తాము అండగా ఉంటామన్నారు. డీఎస్సీ కోచింగ్‌కు అవనిగడ్డ ప్రధాన కేంద్రమని, డీఎస్సీ వేస్తామని జగన్ హామీ ఇచ్చినా నేటికీ ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. అవనిగడ్డ సభ ముగించుకుని పవన్‌కల్యాన్ బందర్ చేరుకున్నారు.

మచిలీపట్నంలో రెండు రోజులు జనసేనాని

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్

జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉమ్మడి కృష్ణా జిల్లా వారాహి విజయ యాత్రలో భాగంగా మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో సోమవారం జిల్లా స్థాయి నాయకులతో పవన్ కళ్యాణ్ విస్తృత స్థాయి సమావేశం ఉదయం 10 గంటలకు పరాసుపేట సువర్ణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తారని నాయకులు తెలిపారు. మంగళవారం జనవాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. 4న పెడనలో, 5న కైకలూరులో వారాహి విజయయాత్ర ఉంటుందని తెలిపారు.

జ్వరాలతో విలవిల

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగీ కేసులు నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. డెంగీ నిర్ధారణ పరీక్షలు మచిలీపట్నం, గుడివాడ ఆసుపత్రుల్లో మాత్రమే నిర్వహిస్తున్నారు. ప్రైవేటు ల్యాబ్‌లో పరీక్షలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఈ క్రమంలోనే మచిలీపట్నంలో 15, పెడనలో 4, గుడివాడలో 2, విజయవాడకు సమీపంలోని పెనమలూరు, ఉప్పులూరు, కంకిపాడు పిహెచ్‌లతో పాటు జిల్లాలోని ఇతర పిహెచ్‌సిల్లో 50 డెంగీ కేసులు నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. జ్వరాలకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదైన కేసులనే వైద్య ఆరోగ్యశాఖ పరిగణనలోకి తీసుకుంటోంది. జూన్ నుంచి సెప్టెంబర్ 15 వరకు జ్వరాలు 6,210, డయేరియా 437, టైఫాయిడ్ 810 కేసులు నమోదయ్యాయి. జూన్, జులై, ఆగస్టు నెలలతో పోల్చుకుంటే సెప్టెంబర్‌లో జ్వరాలు, టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. ప్రయివేటు ఆసుపత్రులు, ఆర్ఎంపిల వద్ద చికిత్స అందుకునే వారి సంఖ్య ఈ నివేదికలకు వందల రెట్లు అధికంగా ఉంటుంది. ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి.

నీటి కాలుష్యంతో టైఫాయిడ్, డయేరియా

నీటి, ఆహార కాలుష్యాల కారణంగా డయేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని వాటర్ సప్లయ్ స్కీంల ఫిల్టర్ బెడ్‌లు కొన్ని ప్రాంతాల్లో పాడైపోయినా పట్టించుకోకపోవడం, పైప్‌లైన్‌ల లీకులకు సకాలంలో మరమ్మతులు నిర్వహించకపోవడం తదితర కారణాలతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మూడు నెలల వ్యవధిలోనే 810 టైఫాయిడ్, 437 డయేరియా కేసులు నమోదయ్యాయి.

వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం

బి.రామారావు, జిల్లా మలేరియా అధికారి

దోమల వ్యాప్తి కారణంగానే డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, ఫైలేరియా (బోధకాలు) తదితర వ్యాధులు ప్రబలుతాయి. జిల్లాలో మలేరియా, ఫైలేరియా కేసులు లేవు. డెంగీ కేసులు నమోదవుతున్నాయి. దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. ఎఎన్ఎంలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు సహకరించాలి. దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్(ఎల్ఓ)లు చేయిస్తున్నాం. కుండలు, రుబ్బురోలు, ప్లాస్టిక్ డబ్బాలు, ఇంటి లోపల ఉండే మనీ ప్లాంట్‌లు, ఫ్లవర్ వాజ్‌ల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలి. నిల్వ ఉన్న నీటిలోని లార్వాను వెంటనే మట్టిలో వంచివేయాలి. ఫ్రైడే డ్రైడే గా పాటించాలి.

నేడు స్పందన గ్రీవెన్స్ రద్దు

విజయవాడ: ఈ నెల 2న సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ సెలవు దినం కావడం వలన జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించి జిల్లా కేంద్రానికి రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

వృద్ధులను ఆదుకోవడం మానవ ధర్మం



గన్నవరంలో...



గుడివాడలో...



మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-గన్నవరం : యవ్వనదశలో శక్తియుక్తులన్నింటినీ పిల్లల ఎదుగుదలకే వెచ్చించే అమ్మానాన్నలు అవసాన దశలో బుక్కెడు బువ్వకు, జానెడు నీడకు తడుమ కోవాల్సిన దీన స్థితిలో చిక్కుకుపోవటం బాధాకరమని సీనియర్ సిటీజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జాస్తి విజయభూషణ కుమార్, ఆవేదన వ్యక్తం చేశారు. వద్ధులను ఆదుకోవటం మానవ ధర్మమన్నారు. స్థానిక సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం అంతర్జా తీయ వద్ధుల దినోత్సవ సందర్భంగా పలువురు సీనియర్, సమాజ సేవా తత్పరులైన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ భూషణ్ కుమార్ మాట్లాడుతూ కుటుంబ వక్షానికి మూలమైన వద్ధులను నిర క్యం చేయకూడదన్నారు. వారి గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన భాద్యత ఉందని చెప్పారు.ఎన్.మాధవి, ఏఎల్ విజయకుమారి, మోట్రూ ఆంతోనీ సూరగాని వెంకటేశ్వరరావు, టిఎస్ఆర్కె ప్రసాద్ ను సత్కరిం చగా ఆవుటపల్లి మోహనరావు, పెద్దు వెంకటరత్నం, మాధవి, బి.కష్ణారావు, సాహెబ్, కోటేశ్వరరావు, సుబ్బారావు పాల్గొ న్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక నీలామహాల్ రోడ్ లోని పెన్షనర్ల సంఘం ఆఫీస్ నందు, ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్వతనేని చంద్రశేఖరరావు (రిటైర్డ్ హెచ్ఎం), పెద్దిరెడ్డి సీతారామయ్య (పంచాయతీరాజ్ శాఖ), బొమ్మదేవర సత్యనారాయణ (వ్యవసాయ శాఖ), బొగ్గవరపు తిరుపతయ్య (మాజీ వాకర్స్ గవర్నర్), చందు నాగేశ్వరరావు (కో-ఆపరేటివ్ సబ్ రిజిస్టర్), గొరిపర్తి నాంచారయ్య (ఎఫ్.సి.ఐ' గోడౌన్స్ మేనేజర్) కొనకళ్ళ సీతయ్య (ట్రస్ట్ అధినేత, రక్తదాత), మురళి (పెన్షనర్స్ సెక్రెటరీ)లతో పాటు పలువురు వృద్ధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాద్, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా దుర్గారామకృష్ణ, సీనియర్ సిటిజన్స్ సభ్యులు, నడక మిత్రులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** ప్రతి ఒక్క ఓటరు వారి ఓటును నిబ్బద్ధతతో వినియోగించుకోవాలని కష్ణా జిల్లా కెఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ మరియు బందరు రెవిన్యూ డివిజిన్ ఇంచార్జి అధికారి కె.శివ నారాయణరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ వద్ధుల దినోత్సవం సందర్భంగా, భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వృద్ధ ఓటర్లు అయిన గురుజు రాదాకృష్ణమూర్తి , హనుమకొండ భాస్కర రావు, హనుమకొండ వెంకటేశ్వర రావు, పి.మాధవరావు లను జిల్లా కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ హాలులో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ ఓటర్లను స్ఫూర్తిగా తీసుకుని పారదర్శకంగా ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా, ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. కలెక్టర్ కార్యాలయం కోఆర్డి నేషన్ తహసీల్దార్ ఎం. సురేష్ కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ :** వయోవద్ధులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గవర్నర్ పేటలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ వయోవద్ధుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. వద్దాప్యమంటే భావితరాలకు అనుభవాల నిధి అని అన్నారు. జీవిత చక్రంలో వద్ధాప్యం ఒక వరం అని.. అది శాపంగా మారకుండా సమాజంలో ప్రతి ఒక్కరు వద్ధులను గౌరవిస్తూ ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా నేటి యువతీయువకులు వద్ధులు అనుభవాలతో చెప్పే అంశాలను ఆచరిస్తూ తదను గుణంగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం వివిధ రంగాలలో సేవలు అందించిన సీనియర్ సిటిజన్ సభ్యులకు ఎమ్మెల్యే చేతులమీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది.

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక



ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్రస్థాయి సాఫ్టబాల్,బెస్ బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంగళాపురం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపి కైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు తెలిపారు. యస్జియాఫ్ నిర్వహిస్తున్న ఈ పోటీలకు కృష్ణా జిల్లా తరుపున బాలురు విభాగంలో పి.బాలసుబ్రమణ్యం, కె.దినేష్, పి. జస్వంత్లు ఎంపికైనట్లు పెర్కోనారు విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.

రాటా ఉత్సవం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక శ్రీరాంపురం (రైస్ మిల్లు దగ్గర) వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ బాల కనకదుర్గ అమ్మవారి ఆలయము నందు ఈనెల 15వ తేదీ నుండి జరగబోవు దసరా నవరాత్రుల నిమిత్తము ఆదివారం ప్రారంభ పందిరి (రాటా కార్యక్రమం) నిర్వహించారు. రాట కార్యక్రమం పూజలో కూర్చున్నటు వంటి దంపతులు గానుగుల వరప్రసాద్ భవాని కుమారి దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు యలమర్తి కోటేశ్వరావు, సెక్రటరీ కంచి మోజు వెంకట దుర్గాచారి, వైసీపీ నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, ఆలయ నిర్వాహకులు గానుగుల కిషోర్ బాబు, పురోహిత బ్రహ్మ మానేపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన ఉండాలి : కలెక్టర్

- పలుచోట్ల 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమాలు



శ్రమదానం చేస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి ఉయ్యూరు : గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే గ్రామస్తులకు గౌరవప్రదమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. గార్బేజ్ ఫ్రీ ఇండియా లక్ష్యంతో చేపట్టిన "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామ సచివాలయం పరిధిలో ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అశ్రద్ధ వీడి గ్రామాల్లో నెలకు ఒకసారి లేదా 15 రోజులకోసారి యువత, గ్రామస్తులు కలిసి పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. చెత్తను సరైన విధంగా డిస్పోస్ చేయడం ద్వారా సామాజిక స్పృహ కలుగుతుందన్నారు. డిపిఓ నాగేశ్వర నాయక్, జడ్పిటిసి బాకీ బాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి, సర్పంచ్ విజయ కుమారి, తదితర స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు ఆర్డీవో విజయకుమార్, డిఎల్డివో నాంచారరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ :** రాష్ట్రంలోనే ప్రసిద్ధ నగరంగా అభివద్ధి చెందుతున్న విజయవాడ నగరాన్ని పరిశుభ్రత లో మోడల్ నగరంగా నిలిపేందుకు కషి చేద్దామని ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు.గార్బేజ్ ఫ్రీ ఇండియాగా తీర్చిదిద్దటంలో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో రైల్వే ట్రాక్ వెంబడి ఉన్న అపరిశుభ్ర చెత్తను నగరపాలక, ఆర్టీసీ, రైల్వే ఉద్యోగులతో పాటు పలువురు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలతో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ ఆదివారం ఒకరోజు ఒక గంట శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు మాట్లాడుతూ గత 15 రోజులుగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రతిరోజు పలు కార్యక్రమాలను నిర్వహించుకొని అమలు చేశామన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామాన్ని చెత్తరహిత ప్రాంతంగా రూపొంది ంచేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ మాట్లాడుతూ విజయ వాడ నగరాన్ని ఆహ్లాదకర పర్యాటక ప్రాంతంగా రూపొం దించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎంతో విలువైన దన్నారు. ఈ కార్యక్రమంలో కనెక్ట్ ఆంధ్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శివశంకర్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్లు కె.వి.సత్యవతి, కె. శకుంతల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి. రత్నావళి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, హార్టికల్చర్ ఏడి సిహెచ్ శ్రీనివాసులు పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వివిధ శాఖల ఉద్యోగులు ఎ పి ఎస్ ఆర్ టి సి,రైల్వే నగర పాలక సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి..ఉంగుటూరు(గన్నవరం) :** ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఏలూరు కాలువ గట్టు, మెయిన్ రోడ్డు చెంచయ్య చెరువు ఏరియా లలోని పరిసరాలు శుభ్రం చేశారు. గ్రామ సర్పంచ్ లాం దిబోరా, ఉప సర్పంచ్ వింత ఆదినారాయణ రెడ్డి, నాల్గవ వార్డు సభ్యులు వింత శ్రీనివాసరెడ్డి,పి ఎ సి యస్ అధ్యక్షులు తియ్యాగూర రామి రెడ్డి, జెడ్ పి హెచ్ యస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** అలాగే గన్నవరం రైతు బజార్, ఆర్ టి సి బస్టాండ్ వద్ద 39వ సి ఆర్ పి యఫ్ బె టాలియాన్ కమాండెంట్ ఆర్ కె పాండే, డిప్యూటీ కమాండెంట్ జి. దినేష్ ఆధ్వర్యంలో 90 మంది సిబ్బంది మరియు గన్నవరం సాంఘిక సంక్షేమ వసతి గహం విద్యార్థులు 60 మంది శుభ్రం చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి నిడమర్తి సౌజన్య, గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చిప్పాడ చంద్ర శేఖరరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి, గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు పాల సీతలీకరణ కేంద్రం నందు మేనేజర్ తోట సత్యనారాయణ మరియు సిబ్బంది అందరూ కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అదేవిధంగా క్లస్టర్ పరిధిలో గల సంఘాల అధ్యక్షులు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శ్రమదాన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. **ప్రజాశక్తి చల్లపల్లి :** మండలంలోని నడకుదురు పంచాయతీ శివారు రాముడుపాలెంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సిడిపిఓ భానుమతి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిరోజు అంగన్వాడి పాఠశాలలను శుభ్రపరిచేందుకు సమయం కేటాయించాలని గ్రామస్తులకు సూచించారు. తదుపరి ఎంపిపి పాఠశాలకు పెయింట్లు వేశారు. ఐసిడిఎస్ చల్లపల్లి సూపర్వైజర్ సిహెచ్ ఆదిలక్ష్మి నడకుదురు సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** ఆదివారం స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని 16వ ఆంధ్రా బెటలియన్ ఆధ్వర్యంలో కళాశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, కాలుష్యాన్ని నివారించడం, మొక్కలను ఎక్కువగా నాటడం స్వచ్ఛ భారత్ లో ముఖ్యమైన అంశాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.యస్.కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కంస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, ప్రెసిడెంట్ యల్.ఆర్.కె. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా॥ యమ్.శివనాద్, ఎన్.సి.సి. అధికారి యం.డి. సలీమ్ తదితరులు పాల్గొని ఎన్.సి.సి. విద్యార్థిని విధ్యార్థులను అభినందించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి లిస్వచ్ఛత హి సేవలి కార్యక్రమంలో భాగంగా గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీలోని వాటర్ ట్యాంక్ వద్ద మెయిన్ రోడ్డులోనూ పరిశుభ్రతా చేపట్టారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శ్రమదానం చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగిస్తూ, గ్రామ ప్రజలను చైతన్య పరిచే దిశగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు, పరిసర గ్రామాలలో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించి శ్రమదానం చేసి రోడ్లు, పాఠశాలలు, బస్సుస్టాండ్ పరిసరాలు శుభ్రం చేశారు. అడుసుమిల్లి గోపాలకష్ణయ్య మరియు చెరుకు రైతుల కళాశాల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీరామ్, ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతులు శేఖర్ బాబు, శ్రావణి, ఎండి నూర్ ఉయ్యూరు బస్ స్టాండ్, రైతుబ జార్ ప్రాంగణం ఊడ్చి శుభ్రపరచి ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేశారు. వివేకా నందనగర్ కాలనీలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో నగరపంచాయ తీ చైర్మన్ వల్ల భనేని సత్య నారాయణ, వైస్ చైర్మన్ సురేష్ బాబు కో-ఆప్షన్ సభ్యుడు ఖలీల్ పాల్గొని పరిసరాలు శుభ్రపరిచారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ ను ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ సుబ్రమణ్యం, స్థానిక బ్రాంచి మనేజర్ నరసింహారావు, అసిస్టెంట్ మేనేజర్ ప్రఫుల్ కుమార్, సిబ్బంది, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పి.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ జీవీ రమణ, ఉపాధ్యాయులు శుభ్రం చేశారు.**ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ :** గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చెత్తకుండీలు ఉపయోగించి , చెత్తను రోడ్లమీద పడేయ కుండా పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో జోగేశ్వరరావు అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా వీరవల్లి గ్రామంలో సర్పంచ్ పిల్ల అనిత రామారావు ఆధ్వర్యంలోగ్రామాల్లో పరిశుభ్రతపై అవగా హన ర్యాలీలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చెత్తకుండీలు ఉపయోగించాలని, చెత్తను రోడ్లమీద పడేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం వలన ఎలాంటి అనారోగ్యాలకు తావు లేకుండా ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు,పంచాయతి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



విజయవాడలో...



హనుమాన్‌జంక్షన్‌లో...

దసరా మహోత్సవాల్లో అమ్మవారి అలంకరణలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శోభకృత్ నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ దశమి వరకు ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు-2023 నిర్వహించేందుకు దుర్గగుడి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేపట్టారు. అయితే తొమ్మిది రోజులపాటు జరిగే దుర్గమ్మ అమ్మవారి అలంకరణ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ నెల 15వ తేదీ ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనం ఇస్తుంది. అయితే మొదటి రోజు కాబట్టి దర్శనం ఉదయం 9 గంటల నుండి రాత్రి 11 గంటల వరకూ ఉంటుంది. ఇక 16వ తేదీ తెల్లవారుజాము 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకూ శ్రీ గాయత్రీదేవిగా, 17న శ్రీ అన్నపూర్ణాదేవి, 18న శ్రీ మహాలక్ష్మీదేవి, 19న శ్రీ మహా చండీదేవి, 20న శ్రీ సరస్వతీ దేవి అలంకారం కాబట్టి ఆరోజు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సాయంత్రం 3 గంట నుండి 4 గంటల మధ్యలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. 21న శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 22న శ్రీ దుర్గాదేవి, 23న శ్రీ మహిషాసుర మర్దినీ దేవి మరియు అదేరోజు మధ్యాహ్నం నుండి శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. 23వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు మహా పూర్ణాహుతితో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు పరిసమాప్తి అవుతాయి.



శ్రమ దానంలో డిప్యూటీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్

15వ డివిజన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 15వ డివిజన్ రామాలిగేశ్వరనగర్ పడవల రేవు సెంటర్‌లో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ఆధ్వ ర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం లో భాగంగా ఏక్ తారిఖ్ ఏక్ ఘంట శ్రమ కరో కార్య క్రమం జరిగిం ది . కార్యక్ర మంలో పలు వురు ప్రజా ప్రతి నిధులు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర నాయకులు పాల్గొని పడవలురేవు సెంటర్ నందు ఉన్న వంతెన ని శుభ్రపరిచి, పిచ్చి మొక్కలు చెత్త తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మేస్త్రి దుర్గారావు.సానిటరీ సెక్రటరీ లు అర్జున్ రావు,అనూష, బిందు. మాస్టర్ మైండ్స్, సాయిబాల విద్యాలయాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కమిటీ సభ్యునిగా పోతిన వరప్రకాష్ నియామకం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీశైల క్షేత్ర భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల నగరాలు కులస్తుల నిత్య అన్నదాన వసతి సత్రం అభివద్ధికమిటీ సభ్యునిగా పోతిన వర ప్రకాష్‌ను ఫౌండర్ ప్రధాన కార్యదర్శి కెఎస్. జగన్ ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా పోతిన వరప్రకాష్ మాట్లాడుతూ శ్రీశైలంలో సత్రం నిర్మాణం నగరాల కులస్తుల చిరకాల స్వప్నమని, దానిని స్థానిక శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ద్వారా సాధించడం జగన్ విజయమని, దశాబ్దకాలం పోరాట ఫలితం ఎమ్మెల్యే శ్రీనన్న ద్వారా సాధ్యమైందని తెలియజేస్తూ జగన్‌ను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్రం ప్రధాన కార్యదర్శి జగన్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన అన్నదాన వసతి సత్రం ప్రారంభోత్సవంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభివద్ధి కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కమిటీ సభ్యులు పనుకు రమేష్ ,కొరగంజి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణకు మరో చారిత్రాత్మక ఉద్యమం

నేటి నుంచి సిపిఎం 'ప్రజారక్షణ భేరి'
ఎన్‌టిఆర్ జిల్లా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజాస్వామ్య హక్కులు, ప్రజా రక్షణకు మరో చారిత్రాత్మక పోరాటం నిర్వహించాల్సిన సమయం వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గతంలో ఎమర్జెన్సీ కాలంలో నాయకులను జైళ్లలో పెట్టినప్పుడు, 1984లో ఎన్‌టిఆర్‌ను అప్రజాస్వామికంగా పదవీచితుడిని చేసినప్పుడు...ఇలా అనేక సందర్భాల్లో చారిత్రాత్మక ఉద్యమాలు ఉద్భవించాయని గుర్తుచేశారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా విస్తృత సమావేశం ఆదివారం నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులు హరించి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసామ్య హక్కులను, ప్రజా ఉద్యమాలను రక్షించుకునేందుకు నవంబరు 7వ తేదీన 'ప్రజా రక్షణ భేరి' ద్వారా మరో చారిత్రాత్మక ఉద్యమానికి సిపిఎం సన్నద్ధమైందన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతితో ప్రారంభమై నవంబర్ 7 సోవియట్ విప్లవ దినోత్సవం వరకు ఇది కొనసాగుతుందన్నారు. పదేళ్ల క్రితం పార్లమెంట్‌కు వచ్చిన మహిళా బిల్లును సమర్థించని బిజెపి...ఇప్పుడు దానిని ఆమోదించి తన గొప్పగా చెప్పుకుని లబ్ధిపొందాలని చూస్తోందన్నారు. విద్యుత్ సంస్కరణల అమలుకు రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తోందన్నారు. కేంద్రం వత్తిడికి తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై అనేక రూపాల్లో విద్యుత్ భారాలు మోపుతోందని విమర్శించారు. స్కిల్ స్కాం కేసులో బిజెపి సహకారం లేకుండా టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టు చేసే పరిస్థితిలేదన్నారు. ఈ స్కాంపై ముందుగా ఉప్పందించిన బిజెపి...ఆ తర్వాత తమకు సంబంధంలేనట్లుగా నటిస్తోందన్నారు. 2021లోనే నమోదైన ఈ కేసులో అధికారులను అరెస్టు చేసి విచారించినప్పుడే చంద్రబాబు తప్పని నోరు మెదిపి ఉంటే ఇప్పుడు పరిస్థితి తనదాకా వచ్చేదికాదన్నారు.

నవంబరు 7న బహిరంగ సభకు జనసమీకరణ

ఈ సమావేశంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ మాట్లాడుతూ నవంబరు 7వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి బహిరంగ సభకు జనసమీకరణ చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందుకు ముందుగా అక్టోబర్ 28 నుండి 31వ తేదీ వరకు నియోజకవర్గాల వారీగా ఏడు జాతాలు నిర్వహించాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న స్థానిక సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీదేవి, పివి.ఆంజనేయులు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, బోయి సత్యబాబు, కోట కళ్యాణ్, ఎం.నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలు తీర్మానాలు : స్థానిక ఎంబివికెలో ఆదివారం జరిగిన సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం పలు తీర్మానాలు చేసింది. మిర్చి పంట తెగులు సమస్య పరిష్కరించాలి. నష్టపరిహారం చెల్లించాలి. సాగునీటి సమస్య వల్ల పంటలు వేయని భూములకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలి. రైల్వే కాంట్రాక్టు కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలి.విజయవాడ సింగ్‌నగర్, గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జీలను వెంటనే నిర్మించాలి.విజయవాడలో కొండప్రాంతాలలో నివసించేవారికి పట్టాలు ఇవ్వాలి.వినగడప వద్ద కట్లేరు మీద బ్రిడ్జి హైలెవల్ బ్రిడ్జ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి. కిడ్నీ సమస్య పరిష్కారానికి కష్ణా నది నీటిని కుళాయిల ద్వారా అందించాలి. కిడ్నీ బాధితులకు కొరకు హాస్పటల్ నిర్మించాలి. మందులు ఉచితంగా ఇవ్వాలి. క్రియాటిన్ 2 ఉన్న వారికి 5వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి.గ్రీన్‌టెక్ కంపెనీ తొలగించాలి. వెంటనే పని నిలుపుదల చేయాలి. అటవీభూముల సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి. జిల్లాలో భూసమస్యలు పరిష్కరించాలి.వి.టి.పి.ఎస్. పొల్యూషన్ సమస్యను పరిష్కరించాలి. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఉద్యమం చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మద్ధతు. ప్రజాఉద్యమాలపై పోలీసుల నిర్భంధాన్ని నిలుపుదల చేయాలి. కేసులు ఉపసంహరించుకోవాలని సమావేశం తీర్మానించింది.

మహిళామణుల ర్యాంప్ వాక్



- ఉత్సాహంగా అను మై బేబీ ద్వితీయ వార్షికోత్సవం
- ర్యాంప్ వాక్ తో అలరించిన గర్భిణీలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : త్వరలో మాతృమూర్తులు కాబోతున్న మహిళామణులు ర్యాంప్‌పై అదరగొట్టారు. అను మై బేబీ ద్వితీయ వార్షికోత్సవం నగరంలోని మెట్రోపాలిటన్ హోటల్లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ప్రముఖ సినీ హీరోయిన్ పూర్ణ ప్రధాన ఆకర్షణగా కాగా, అలనాటి కథానాయిక ఆమని ఈ కార్యక్రమానికి హాజరై అతిథుల్లో ఉత్సాహం నింపారు. అను మై బేబి హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్న మహిళలు, అక్కడ పుట్టిన పిల్లలు, వారి కుటుంబసభ్యులు ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు. వేడుకలో భాగంగా నిర్వహించిన ర్యాంప్ వాక్‌లో 20 మంది గర్భిణీలు ఉత్సాహంగా పాల్గొని స్ఫూర్తినింపారు. ఈ పోటీకి పూర్ణ, ఆమనిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి, పోటీలో పాల్గొన్న గర్భిణీలను అభినందించారు. సినీ హీరోయిన్ పూర్ణ, సీనియర్ హీరోయిన్ ఆమని మాట్లాడుతూ, అను మై బేబీ వార్షికోత్సవంలో భాగంగా గర్భిణీలతో ర్యాంప్ వాక్ నిర్వహించడం వినూత్నమైన ఆలోచన అని అన్నారు. అను మై బేబీ అధినేత డాక్టర్ గాజుల రమేష్, డాక్టర్ జి.శ్రీదేవి, డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, ప్రెగ్నెన్సీని ఒక వ్యాధిగా కాకుండా.. ప్రెగ్నెన్సీ, డెలివరీలను ఒక మధురమైన అనుభూతులుగా నిలపాలనే దక్పథంతో అను మై బేబీ పనిచేస్తుందన్నారు. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెలలో నమోదయ్యే ప్రతి కేసును వీఐపీగా పరిగణిస్తూ, ప్రత్యేక వసతులతో డెలివరీ సేవలను అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా అన్ని సేవలను 20 శాతం ఫీజు రాయితీతో అందిస్తామని ప్రకటించారు.

రైతుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహాత్మాగాంధీ స్ఫూర్తితో పాడిరైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు చెప్పారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదాన్ పేరుతో ఆదివారం విజయవాడ పాలఫ్యాక్టరీ ఆవరణలో చైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్, సమితి అధికారులు, సిబ్బందితో కలిసి పిచ్చిమొక్కలు తొలగించి పరిశుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ కష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని సుమారు రెండు వేల గ్రామాలలో ఏకకాలంలో స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదాన్ కార్యక్రమాన్ని ఉమ్మడి కష్ణా జిల్లా, పశ్చిమ గోదావరి, ప్రకాశం, చిత్తూరు జిల్లాలోని అన్ని సంఘాలలో, చిల్లింగ్ సెంటర్లలో, బి.యం.సిలలో నిర్వహించామని తెలిపారు. మహాత్మాగాంధీ ఆకాంక్షించిన గ్రామీణాభివద్ధి లక్ష్యంగా గ్రామీణ పాడి రైతులకు అత్యధిక పాలసేకరణ ధర చెల్లించడంతో పాటుగా, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 55 కోట్లు బోనస్‌ను మూడు విడతలుగా పాడి రైతులకు కష్ణా మిల్క్ యూనియన్ పంపిణీ చేయటం జరిగిందని చెప్పారు.



శ్రమ దానంలో పాల్గొన్న యూనియన్ సభ్యులు

దుర్గమ్మను దర్శించుకున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి రమేష్ ఆదివారం విచ్చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్బముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు ఉన్నారు.

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం నగరంలోని బుక్ ఫెస్టివల్ సొసైటీలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి కె.లక్ష్మయ్య తెలిపారు. బుక్‌ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులుగా బెల్లపు బాబ్జీ (న్యూ స్టూడెంట్స్ బుక్ సెంటర్), అధ్యక్షులుగా టి.మనోహర నాయుడు (విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్), ఉపాధ్యక్షులుగా జి.లక్ష్మి (సాహితీ మిత్రులు), కార్యదర్శిగా కె.లక్ష్మయ్య (ప్రజాశక్తి బుక్ హౌస్), సహాయ కార్యదర్శిగా జి.నారాయణరావు (సుజాత పబ్లికేషన్స్), కోశాధికారిగా కె.రవి (నవసాహితి బుక్ హౌస్) ఎన్నికయ్యారు. వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎస్. వెంకట నారాయణ (పల్లవి పబ్లికేషన్స్), విశ్వేశ్వరరావు (సాహితీమిత్రులు), ఎ.భాస్కర రావు (వి.జి.యస్. పబ్లిషర్స్), జె.పి. ప్రసాద్ (జెపి పబ్లికేషన్స్), బి.రవికుమార్ (నవరత్న బుక్ హౌస్), ఎ.బి.ఎస్.సాయిరామ్ (సహస్ర బుక్స్), కొల్లూరి (ఎక్స్‌రే), ఎన్.ఎస్.నాగిరెడ్డి (శివరామ్ పబ్లిషింగ్ హౌస్), పి.సుబ్రహ్మణ్యం (వాసు బుక్ హౌస్), జె.నరసింహమూర్తి (సుధ బుక్ హౌస్), కె.శ్రీనివాస్ (జెవివి), వి.శ్రీనివాసరావు వ(శ్రీనిహిల్ పబ్లికేషన్స్), బి.వి. బసవ రాజు (వసుంధర పబ్లికేషన్స్) ఎన్నికయ్యారు.

స్వామినాథన్‌కు నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : దేశంలో వ్యవసాయ అభివద్ధికి ఎం.ఎస్.స్వామినాథన్ విశేష కృషి చేశారని, ఆయన కృషి ఫలితంగానే దేశంలో హరిత విప్లవానికి పునాదులు పడ్డాయని జెవివి మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్ తెలిపారు. శనివారం రాత్రి తిరువూరు నాగార్జున ఉన్నత పాఠశాలలో జనవి జ్ఞానవేదిక ఆధ్వర్యంలో జరిగిన స్వామినాథన్ సంస్మర ణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి

ప్రజాశక్తి - విజయవాడ : మహిళా కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడిన విఎంసి పార్కు సెక్షన్‌లో పని చేస్తున్న ఫామోజీ అనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్.జ్యోతిబాస్, నగర ఆర్గనేజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్, పార్క్ సెక్షన్ కన్వీనర్ టి.చిన్నా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఆప్కాస్ మహిళా కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు ఫామోజీని అదుపులోకి తీసుకొని సమగ్ర విచారణ జరిపి శిక్షించాలని కోరారు.